# తొలి వెలుగు

ఆదివారం,
24 అక్టోబర్ 2021
www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## వేయికళ్లతో..!




దుబాయ్,తొలివెలుగు:టీ–20 వరల్డ్ కప్ లో హాట్ ఫేవరెట్ టీమ్ ఏదంటే అందరూ టీమిండియావైపే చూస్తు న్నారు. ప్రస్తుతం కోహ్లీసేన ఫుల్ స్పీడ్‌లోఉంది.ఈ నేపథ్యంలోఏఏటీమ్స్‌తో ఏరోజు టీమిండియా తలపడు తుందో ఓసారి చూద్దాం. 24న పాకి స్తాన్‌తో మ్యాచ్ కోసం అభిమానులు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/




## బరాబర్ కలిసిన

హైదరాబాద్,తొలివెలుగు:



ఈటలతో చీకటి ఒప్పందం చేసుకున్నారంటూ మంత్రి కేటీఆర్ చేసిన ఆరోపణలపై కౌంటర్ అటాక్ చేశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.హుజురాబాద్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వీణవంకలో మాట్లాడిన ఆయన కేటీఆర్‌పై నిప్పులు చెరిగారు. తాను ఈటలను కలిసింది వాస్తవమేనని,కానీ దొంగ చాటున కలవలేదని స్పష్టం చేశారు.మే 7న వేం నరేందర్ రెడ్డి కుమారుడి లగ్నప్రతిక రాసుకునే కార్యక్రమానికి అందరు రాజకీయ నాయకుల్లాగే ఈటల,తాను కూడా వెళ్లామని చెప్పారు.కేటీఆర్ ఫోటోలు పెట్టడం కాదని..కావాలంటే తామే పంపుతామని చెప్పారు. “మేం దావత్‌లో కలవలేదు.. చీకట్లో కలవలేదు..లగ్నప్రతిక కార్యక్రమంలోనే కలిశాం.అక్కడ కేసీఆర్ బాగోతమేందో రాజేందర్ అన్ని నాకు చెప్పిండు.ఎట్లెట్ల ముంచిండు.. ఎట్లెట్ల వంచిండు.. తెలంగాణను ఎట్లెట్ల దోచిండు అన్నిరాజేందర్ నాకు చెప్పిండు. నన్నే కాదు మే 11న మాపార్టీ మల్లు భట్టి విక్రమార్కను,ఉత్తమ్ కుమార్ రెడ్డిని కూడా కలిసిండు” అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈటలరాజేందర్,తాను గోల్కొండ రిసార్ట్‌లో వెయ్యి మంది ముందు కలుసుకున్నామని..అది కేటీఆర్ చెప్పడం కాదు..తానే చెబుతున్నాని వేల మంది ముందు కలుసుకున్నామని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



## నేనే రాజు.. నేనే మంత్రి

**కేటీఆర్ పట్టాభిషేకం జరిగిపోయిందా?**
**అందుకే హరీష్ హుజూరాబాద్‌లో..!**
**2023నాటికి పవర్ ఫుల్‌గా కేటీఆర్!**
**ఎమ్మెల్యేలతో బిజీబిజీగా యువరాజు!**
**తన కంట్రోల్‌లో ఉంటేనే.. టిక్కెట్లు?**

హైదరాబాద్,తొలివెలుగు:

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అధ్యక్ష పట్టాభిషేకం జరిగిపోయిందా? పార్టీ మొత్తం ఇక కేటీఆర్ కంట్రోల్‌కి వెళ్లిపోయినట్టేనా? హుజూరాబాద్ ఉప ఎన్నికవేళ..ప్లీనరీ పేరుతో టీఆర్ఎస్‌లో తెరవెనుక అనేక పరిణామాలే చోటు చేసుకున్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఫ్యూచర్‌లో కేటీఆర్‌కు థ్రెట్‌గా మారే అవకాశమున్న హరీష్ రావును హుజూరాబాద్ ఉప ఎన్నిక ప్రచారంలో ఉంచి.. హైదరాబాద్‌లో కేసీఆర్ పార్టీ మొత్తాన్ని ఎప్పటికీ కేటీఆర్ చేతిలో ఉంచేలా వ్యూహం రచించారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.గత సోమవారం నుంచి ప్రతిరోజూ 20 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలతో సమావేశం అవుతూ వచ్చారు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేటీఆర్‌పై గులాబీల గుర్రు?




హుజూరాబాద్,తొలివెలుగు:హుజూరాబాద్ ఉప ఎన్నికలో మైలేజీ కోసం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంధిస్తున్న అస్త్రాలు సొంత పార్టీ నేతలనే విస్తుపోయేలా చేస్తున్నాయి.తెలిసి చేస్తున్నారో, తెలియక చేస్తున్నారో లేక తెలివిగా మాట్లాడుతున్నాననే భ్రమలో ఉన్నారో తెలియదుకానీ..కేటీఆర్ విమర్శలు కాస్త పార్టీ కొంప ముంచేలా ఉన్నాయని గులాబీ శ్రేణులు పెదవి విరుస్తున్నాయి. కాంగ్రెస్,బీజేపీ కుమ్మక్కయ్యాయని..గోల్కొండ రిసార్ట్స్‌లో ఈటల, రేవంత్ రహస్యంగా భేటీ అయ్యారని కేటీఆర్ చెప్పడం..టీఆర్ఎస్‌కే నష్టం కలిగించేలా ఉన్నాయని వారంటున్నారు.కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని కేటీఆరే పదే

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## లోయలో హైఅలర్ట్



శ్రీనగర్, తొలివెలుగు:
ఆర్టికల్ 370 రద్దు తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా తొలిసారి పర్యటిస్తుండటంతో జమ్మూ కాశ్మీర్ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు.లోయలో,ప్రత్యేకించి శ్రీనగర్‌లో అదనపు బలగాలను మోహరించారు.అమిత్ షా సందర్శించే అవకాశం ఉన్న ప్రాంతాలన్నింటినీ అధికారులు ముందస్తుగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. శనివారం నుంచి మూడు రోజులపాటు అమిత్‌షా పర్యటన కొనసాగనుండటంతో..అప్పటివరకు కాశ్మీర్ లోయ భద్రతా బలగాల చేతిలో ఉండనుంది.ఇటీవల స్థానికేతరులపై జరిగిన దాడిని దృష్టిలో పెట్టుకుని.. భారీగా బలగాలను లోయలోకి పంపారు.శ్రీనగర్ జవహర్ నగర్‌లోని బీజేపీ కార్యాలయం చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఇక గుప్కార్ రోడ్డులోని రాజ్‌భవన్‌లో అమిత్‌షా బసకు ఏర్పాట్లు చేయడంతో.. దాని చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిలో భద్రతా సిబ్బందిని మోహరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## టీఆర్ఎస్ బెదిరిస్తోంది

హుజూరాబాద్,తొలివెలుగు:

టీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.అందుకే ప్రజా వ్యతి రేక కార్యక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు.హుజూరాబాద్ ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయన..హనుమకొండలో ప్రెస్‌మీట్ పెట్టి కేసీఆర్‌పై విరుచుకుపడ్డారు.నియోజకవర్గ ప్రజలను అధికార పార్టీ అనేక ప్రలోభాలకు గురి చేస్తోందన్నా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/




భారీ డ్రగ్స్..

## ఎలా?

మేడ్చల్,తొలివెలుగు:
మేడ్చల్ జిల్లాలో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు పోలీసులు. ముగ్గురు యువకులు కళాశాలలో విద్యార్థులకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉంచగా వారిని ఎక్సైజ్‌పోలీసులు పట్టుకున్నారు. కూకట్ పల్లి లోని క్యాబ్ డ్రైవర్ పవన్ అనే వ్యక్తి వద్ద మెఫెడ్రోన్ డ్రగ్‌ఉందనిసమాచారంఅందడం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## భూకంపం.. భయం భయం

మంచిర్యాల, తొలివెలుగు:
తెలంగాణలో భూమి కంపించింది. శుక్రవారం మధ్యాహ్నం 2గంటల 3నిమిషాల సమయంలో భూమి స్వల్పంగా కంపించింది.అలాగే భూకంప లేఖినిపై దాని తీవ్రత 4గా నమోదుఅయింది.ముఖ్యంగా కరీంనగర్‌కు ఈశాన్యంగా 45 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు అధికారులు.అలాగే మంచిర్యాల జిల్లాలో కూడా చాలా ప్రాంతాలలో భూమి స్వల్పంగా కంపించింది.మంచిర్యాల,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కోర్టులు బాగుంటేనే..!



ఔరంగాబాద్,తొలివెలుగు:దేశవ్యాప్తంగా కోర్టుల్లో మౌలిక సదుపాయాల లేమిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆందోళన వ్యక్తం చేశారు.బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ అదనపు భవనాన్నిఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రసంగిస్తూ..న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం ప్రజాస్వామ్యానికి అతిపెద్ద బలమన్నారు.న్యాయానికి రాజ్యాంగం కల్పించిన హక్కుకు కోర్టులు హామీ ఇస్తాయని తెలిపారు. కోర్టుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో నేషనల్ జ్యుడీషియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అథారిటీని స్థాపించాలని కేంద్రానికి ప్రతిపాదన చేసినట్లు వివరించారు ఎన్వీ రమణ.రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ ప్రకియను వేగవంతం చేయాలని కేంద్ర న్యాయశాఖ మంత్రిని కోరినట్లు చెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఓటమి ఖాయమా?

హుజూరాబాద్, తొలివెలుగు:





హుజూరాబాద్ లో ఓడిపోతామని టీఆర్ఎస్‌ఓ క్లారిటీకి వచ్చేసిందా? అందుకే లేనిపోని..ఆధారాలు లేని సాకులు చెబుతోందా..?కేటీఆర్ వరుసబెట్టి ఇంటర్వ్యూలు, చిట్ చాట్లు,ప్రెస్‌మీట్ల వెనుక ఆంతర్యం ఏంటి..?రిజల్ట్ రాకముందే అన్నీ చక్కబెట్టుకునే ప్రయత్నాల్లో ఉన్నారా..?అంటే అవుననే సమాధానం వస్తోంది.సర్వేలన్నీ ఈటలవైపు ఉండడంతో ఫలితాల తర్వాత పతనం ప్రారంభం అవుతుందనే భయంతోనే కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని ప్రచారం మొదలుపెట్టారని అంటున్నాయి ప్రతిపక్షాలు. హుజూరాబాద్ చిన్నఎన్నిక..లోకల్ లీడర్లు చూసుకుంటారని మొదట్నుంచి చెబుతున్నారు కేటీఆర్. అయినా వెనుక నుంచి జరగాల్సినవన్నీ జరిగిపోతున్నాయి.కోట్లు కుమ్మరిస్తున్నా..ఓటర్లు ఈటలకే జై కొడుతుండడంతో దిమ్మతిరిగిపోతోంది.దీంతో మొదటి నుంచి ఓటమి భయంలో ఉన్న కేసీఆర్, కేటీఆర్..ఇప్పుడు కాంగ్రెస్,బీజేపీ దోస్తానా అంటూ తెరపైకి కొత్త పంచాయితీ తెచ్చారు.గోల్కొండ హోటల్‌లో ఈటల, రేవంత్ కలిశారని ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు.కేటీఆర్ కామెంట్స్ విన్న బీజేపీ నేతలు..అన్ని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మెక్సికోలో.. గన్‌షాట్‌తో!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వ్యాక్సినేషన్ మరింత వేగంగా..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఫోన్ పే బాదుడు!

జాగ్రత్త మరి..!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సారు.. కారు.. నో టూరు!

- బహిరంగసభలు వద్దనటంతో !
- ఇప్పటికే దళిత బంధుకు ఎసరు!
- పర్యటనకు గులాబీ బాస్ విముఖత!
- రోడ్ షోలు..తన స్థాయికి తగవని ఫీలింగ్






హుజూరాబాద్,తొలివెలుగు:

ఉప ఎన్నిక ప్రచారానికి వచ్చేందుకు గులాబీ బాస్ కేసీఆర్ విముఖంగా ఉన్నారా? హుజూరాబాద్ పరిసర జిల్లాల్లోనూ..బహిరంగ సభలు వద్దని ఈసీ తేల్చి చెప్పడం ఆయన్ను ఇరకాటంలోకి నెట్టిందా? ప్రత్యామ్నాయ పద్దతుల్లో క్యాంపెయిన్ చేయడం ఆయనకు నచ్చడం లేదా?పార్టీ వర్గాల ప్రచారం ప్రకారం..ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానం వినిపిస్తోంది. బహిరంగ సభకు ఎన్నికలసంఘం నోచెప్పడంపై టీఆర్ఎస్ తీవ్రఅసంతృప్తిగా ఉంది.ఇప్పటికే దళిత బంధుని నిలిపివేయడంతో సగం బలం తగ్గిందని భావిస్తున్నఆ పార్టీ.. బహిరంగ సభలని కూడా నిషేధించడంతో కలవరపడుతోంది. ఆఖరి అస్త్రంగా భావించిన బహిరంగ సభ ఉండబోదని తెలియడంతో గులాబీ నేతలు కిందా మీదైపోతున్నారని తెలుస్తోంది. ఎలాగైనా కేసీఆర్‌ను హుజూరాబాద్ రప్పించాలని ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఆయన నుంచి సానుకూల స్పందన రావడం లేదని సమాచారం. బహిరంగ సభకు ప్రత్యామ్నాయంగా సమర్పించిన ప్రతిపాదనల పట్ల కేసీఆర్ విముఖత ప్రదర్శించారని తెలుస్తోంది. హుజూరాబాద్‌లో రోడ్‌షోలు నిర్వహించాలని కొందరు నేతలు కోరగా,అది తన స్థాయికి తగ్గదని భావించి,అందుకు నిరాకరించారని అంటున్నారు.తాను ముఖ్యమంత్రిగా లేనప్పుడు కూడా రోడ్ షోలు నిర్వహించలేదని వారికి గుర్తు చేసినట్టుగా తెలుస్తోంది. మరో వైపు హుజూరాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో హౌస్క్రీన్‌లను ఏర్పాటు చేసి.. వర్చువల్ సమావేశాలను పరిష్కరించాలని మరికొందరు ప్రతిపాదించగా.. కేసీఆర్ ఆ ఆలోచన పట్ల కూడా పెదవి

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ట్రెక్కింగ్.. 12మంది మృతి



చండీగఢ్,తొలివెలుగు:

ఉత్తరాఖండ్ వరదల్లో మృతుల సంఖ్య 68కి చేరింది. తాజాగా టెక్కింగ్‌కి వెళ్లిన 12 మంది పర్వతారోహకుల మృత దేహాలను గుర్తించారు.లంఖగ పాస్ దగ్గర ఆరుగుర్నిరక్షించిన అధికారులు మరో నలుగురి కోసం గాలిస్తున్నారు.హర్షిల్ దగ్గర పర్వతారోహకుల బృందాలు గల్లంతయ్యాయని సమాచారం రావడంతో పోలీసులు, సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. మొత్తం 22 మంది రెండు బృందాలుగా విడిపోయి ట్రెక్కింగ్‌కు వెళ్లినట్లు గుర్తించారు.ఒక బృందంలోని 11 మందిలో ఏడుగురు చనిపోగా ఇద్దర్ని రక్షించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఐటీ కాదు.. లూటీ మంత్రి

హైదరాబాద్,తొలివెలుగు:



కాంగ్రెస్, బీజేపీలపై టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో స్పందించారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్. జాతీయ పార్టీ అధ్యక్షులను కోతులతో పోల్చిన కేటీఆర్ సంస్కారహీనుడని మండిపడ్డారు.బజారు రౌడీలా కాకుండా..మంత్రిగా హుందాగా ఉండాలని సూచించారు. కొండ ముచ్చులా ఉన్న కేటీఆర్..ఇతర పార్టీ అధ్యక్షులను కోతులనటం విచిత్రంగా ఉందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఉద్యమ ముసుగులో తెలంగాణ భవన్‌లో చేరి విషం కక్కుతున్న అనకొండ కేటీఆర్ అని విమర్శించారు మానవతారాయ్.గాంధీభవన్ లోకి వచ్చింది గాడ్సే కాదు టీఆర్ఎస్ తోడేళ్ల భరతం పట్టే బాహుబలి..కేటీఆరే అక్రమంగా తెలంగాణ భవన్ లోకి చొరబడిన పిచ్చితుగ్లక్ అంటూ మండిపడ్డారు.అసలు ఆయన్ను ఐటీ మంత్రి అనటం కన్నాలూటీ మంత్రి అనడమే కరెక్ట్ గా ఉంటుందన్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## అదో ఫ్యాషనైపోయింది

హైదరాబాద్,తొలివెలుగు:



గాంధీభవన్‌లో గాడ్సేలు దూరారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు. ఆయన వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎవరు ఉండాలో తమఅధిష్టానమే నిర్ణయిస్తుందని.. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమన్నారు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి.బీజేపీతో కుమ్మక్కు అయిందే కేసీఆర్ అని ఆయన ఆరోపించారు. అందుకే ఇటీవల రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి మోడీ కాళ్లుమొక్కి వచ్చారని విమర్శించారు.నోట్ల రద్దు నుంచి 370 ఆర్టికల్‌రద్దు వరకు అన్ని విషయాల్లో బీజేపీకి మద్దతు ఇచ్చింది టీఆర్ఎస్ పార్టీ కాదా అని మల్లు రవి నిలదీశారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఈ బాదుడు.. ఆపేదెవరు?

ఢిల్లీ,తొలివెలుగు:

వాహనదారులను చమురు కంపెనీలు లూటీ చేస్తున్నాయి. పెట్రోల్,డీజిల్ ధరలకు కళ్లెం ఎప్పుడు పడుతుందా అని అందరూ ఎదురుచూస్తుంటే.. అందుకు విరుద్దంగా మోత మోగి స్తున్నాయి. తాజాగా మరోసారి ఛార్జీలను పెంచాయి. వరుసగా నాలుగో రోజూ

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## టీడీపీ ఆఫీస్‌పై దాడిలో!

మంగళగిరి,తొలివెలుగు:

టీడీపీ కేంద్ర కార్యాలయానికి మంగళగిరి పోలీసులు నోటీసులు అంటించారు.దాడికి సంబంధించి సీసీ ఫుటేజ్ ఇవ్వాలని కోరారు. టీడీపీ ఆఫీస్ లో పనిచేసే బద్రి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.మరోవైపు టీడీపీ ఆఫీస్ పై దాడి కేసులో పలువురిని అరెస్టు చేశారు.దాడికి పాల్పడిన 10 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.షేక్ అబ్దుల్లా,కోమటిపల్లి దుర్గారావు,శేషగిరి, పవన్, అడపాల గణపతి,జోగ రమణ,గోక దుర్గాప్రసాద్,పానుగంటి చైతన్య, పల్లపు మహేశ్, పేరూరి అజయ్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు పోలీసులు.ఇక పట్టాభి నివాసంపై దాడి కేసులోనూ 11 మందిని అదుపులోకి తీసుకున్నారు పటమట పోలీసులు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# జీవితంలో.. రెండేళ్లు కట్

**ఆయుర్దాయాన్నిమింగేసిన కరోనా**
**ఇప్పటికే ఆర్థికంగా అల్లకల్లోలం**
**ఐఐపీఎస్ అధ్యయనంలో సంచలనం**
**2020లో 35-79 ఏళ్ల వాళ్లే ఎక్కువగా..!**



ముంబై, తొలివెలుగు:

ప్రపంచ దేశాలను కుదిపేసిన కరోనా మహమ్మారి..కోట్లాది ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేసింది.అనేక రంగాలను, వ్యవస్థలనూ కుదిపేసింది.కరోనా కారణంగా ఏడాదిన్నర కాలంగా భారత్ ఎన్నడూలేని తీవ్రమైన సంక్షోభంలోకొట్టుమిట్టాడుతోంది. ఆర్థికంగా,సామాజికంగా అనేక సవాళ్లను ఎదుర్కుంటోంది.ఇవి చాలవన్నట్టు..కరోనా ఇండియన్లపై మరో దెబ్బ కూడా కొట్టింది. ఈ మహమ్మారి కారణంగా భారతీయుల ఆయుర్దాయం రెండేళ్లు తగ్గినట్టుగా ఓ అధ్యయనం తేల్చింది. ముంబైకి చెందిన ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పాపులేషన్ స్టడీస్ (ఐఐపీఎస్) అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. బీఎంసీ పబ్లిక్ హెల్త్ అనే జర్నల్‌లో ప్రచురించిన వివరాల ప్రకారం..2019లో పురుషుల ఆయుర్దాయం 69.5 ఏళ్లుగా ఉండగా..2020 నాటికి అది 67.5ఏళ్లకు పడిపోయింది. ఇక మహిళల ఆయుర్దాయం 2019లో 72ఏళ్లుగా ఉండగా.. 2020 నాటికి 69.8 ఏళ్లకు తగ్గింది. కరోనా కారణంగా 2020లో 35-79 ఏళ్ల వయసున్నవారిలో ఎక్కువ శాతం మంది చనిపోయినట్టు ఈ అధ్యయనంలో తేలింది.ఆ కారణంగానే భారతీయుల ఆయుర్దాయం తగ్గిందని చెప్పుకొచ్చింది.సాధారణంగా ఏదేని అంటువ్యాధి ప్రబలినప్పుడు మనుష్యులు ఆయుర్దాయం తగ్గిపోతుందని నివేదిక వెల్లడించింది. ఉదాహరణకు ఆఫ్రికన్ దేశాలలో హెచ్ఐవీ ఎయిడ్స్ మహమ్మారి తర్వాత జీవితకాలం చాలా తగ్గిపోయిందని చెప్పిన అధ్యయనం.. ఒకసారి అది నియంత్రణలోకి వచ్చిన తర్వాత, ఆయుర్దాయం కూడా మళ్లీ పెరిగిందని విశ్లేషించింది. దేశంలో జనన

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## చౌకబారు మాటలొద్దు:భట్టి

హైదరాబాద్,తొలివెలుగు: కాంగ్రెస్,బీజేపీ ఒక్కటేనని మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్స్‌కు గట్టికౌంటర్సే ఇచ్చారు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క. బీజేపీ మతతత్వ పార్టీ అయితే కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని అన్నారు.రెండూ భిన్న ధృవాలన్న భట్టి..కేటీఆర్ రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.రేవంత్ రెడ్డిపై ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఓటమి భయంతోనే కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు భట్టి.ఈటలను గెలిపించడం కోసం కాంగ్రెస్ ఎందుకు పనిచేస్తుందని ప్రశ్నించారు. టీఆర్ఎస్,బీజేపీ మధ్యే లోపాయకారి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు.ఈటల అవినీతిపై ప్రభుత్వం విచారణ ఎటు పోయిందని నిలదీశారు.భాగ్యనగరం మొత్తం టీఆర్ఎస్ ఫ్లెక్సీలతో నింపేశారని.. అదే ప్రతిపక్షాలు చిన్న బ్యానర్ పెట్టినా హడావుడి చేసే అధికారులు ఇప్పుడేం చేస్తున్నారని మండిపడ్డారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## రౌడీ రాజకీయం నీది!

చెన్నై,తొలివెలుగు:వివాదాస్పద నటి శ్రీరెడ్డి తాజాగా మరోసారి పవన్ కళ్యాణ్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.పవన్ కళ్యాణ్ ఈరోజు వచ్చిఆఫీసుపై దాడిచేయడం తప్పు అని అంటున్నాడు. ప్రజాస్వామ్యంలో ఇదిసరికాదని అంటున్నాడు. అసలు ఇది మొదలు పెట్టిన దద్దమ్మ, సన్నాసి నువ్వు.నిన్ను చూసే వీడు రెచ్చిపోతున్నాడు. ముఖ్యమంత్రి జగన్‌పై బురదజల్లడమే లక్ష్యంగా ఏ బొక్క దొరికితే ఆ బొక్కలోకి వెళ్లి మరి జగన్‌పై నిందలు వేయడం పనిగా పెట్టుకున్నారు.రౌడీ రాజకీయాలు చేస్తుంది ఎవరో తెలియదా అంటూ కామెంట్ చేసింది. శ్రీ రెడ్డి వ్యాఖ్యలపై పవన్ ఫ్యాన్స్ ఇప్పుడు మండిపడుతున్నారు.

## హత్య చేసి.. కారం పొడి చల్లి..!

హైదరాబాద్, తొలివెలుగు:హైదరాబాద్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది.హైవే బావార్చివద్ద ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఒంటిపై గాయాలతో పాటు కారం పొడి చల్లి ఉండటంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ప్రియురాలితో అలా.. ఆమెతో ఇలా!

జనగాం,తొలివెలుగు:ప్రేమించానన్నాడు..పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు.తనని కాదని వేరే మహిళను వివాహం చేసుకున్నాడు.దీనితో ప్రియుడి ఇంటి ముందు బైఠాయించింది ప్రియురాలు.పూర్తి వివరాల్లోకి వెళ్తే..మేడిపల్లి కి చెందిన ప్రశాంత్‌కు ..జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన ప్రణీత తో ఐదు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారింది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## గుట్కా..గుట్టు రట్టు

హైదరాబాద్,తొలివెలుగు:హైదరాబాద్‌లో మరో గుట్కా ముఠా గుట్టు రట్టయింది.నగరంలో అక్రమంగా గుట్కా,పాన్ మసాలా,గంజాయి వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న బ్యాచ్‌ను పోలీసులు అరెస్ట్ చేవారు.కూకట్ పల్లి,కేపీహెచ్‌బీ,బాచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్రమ దందాకు పాల్పడుతున్న57 మంది మందిని పట్టుకున్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## వాక్సి "నేషన్"పై మెగా రియాక్షన్

హైదరాబాద్,తొలివెలుగు: నటుడు రామ్‌చరణ్ 100కోట్ల వాక్సినేషన్‌ను భారత్ విజయవంతంగా పూర్తి చేసుకోటం పట్ల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.వాక్సినేషన్ సెంచరీ కొట్టి హిస్టారికల్ మూమెంట్‌ని నమోదు చేసిందని పేర్కొన్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## రాష్ట్రపతి,ప్రధానిని అదే అంటారా?

విజయవాడ,తొలివెలుగు: చంద్రబాబు దీక్ష ఎందుకు చేశారో అచ్చెన్నాయుడికే తెలియదు.రాష్ట్రంలో అలజడి,అశాంతి సృష్టించాలని టీడీపీ ప్రయత్నిస్తోందని ఏపీ మంత్రి కన్నబాబు అన్నారు.సీఎం జగన్ ను తిట్టిన పదంతో రాష్ట్రపతి,ప్రధానిని అంటారా..?అంటూ నిలదీశారు.బద్వేల్,హుజూరాబాద్‌లో పోటీ చేయని టీడీపీ జాతీయ పార్టీ ఎలా అవుతుందని ఎద్దేవ చేశారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## నిర్లక్ష్యం చేస్తే అంతే!

ఢిల్లీ,తొలివెలుగు:కరోనా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరుగుతోంది.నాలుగు రోజుల క్రితం వరకు తగ్గినట్టే తగ్గి కేసులు ఎగబాకుతున్నాయి. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,326 మంది కరోనా బారినపడ్డారు.మరో 666 మంది ప్రాణాలు కోల్పోయారు.ఇక కొత్తగా 17,677 మంది కరోనా బారి నుంచి కోలుకున్నట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఈసీకి బీజేపీ ఫిర్యాదు

బద్వేల్, తొలివెలుగు:

హుజూరాబాద్ హడావుడిలో పడి బద్వేల్ పోరును పెద్దగా ఎవరూ పట్టించుకోవడం లేదు.ప్రధాన ప్రతిపక్షం టీడీపీ,జనసేన పోటీ నుంచి తప్పుకోవడం..వైసీపీ కంచుకోట కావడంతో ఎవరూ అటువైపు చూడడం లేదు.హుజూరాబాద్ వైపే దృష్టి పెట్టారు.అయితే బద్వేల్ బరిలో నిలిచిన బీజేపీ మాత్రం వైసీపీని ఓడిస్తామని చెబుతోంది. ప్రభుత్వం టార్గెట్‌గా రోజూఏదో ఒక ఇష్యూని హైలెట్ చేస్తోంది. తాజాగా మంత్రి పెద్దిరెడ్డితోపాటు పలువురు వైసీపీ నేతలపై ఎన్నికల సంఘానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఫిర్యాదు చేశారు. సీఈవో,ఆర్వోను కలిసి వినతిపత్రం అందించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/